క్లుప్తంగా

అదనపు కట్నం వేధింపులు: కేసు నమోదు

ఉప్పునుంతల: మండలంలోని పెద్దాపూర్‌కు చెందిన దొంతి పవిత్ర ఫిర్యాదుమేరకు అదనపు కట్నం వేధింపులపై ఆమె భర్త బల్మూర్ మండలం వీరంరామాజిపల్లికి చెందిన దొంతి సత్యనారాయణ, మామ శ్రీనివాసులు, అత్త తిరుపతమ్మ, గాయత్రిపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శేఖర్‌గౌడ్ తెలిపారు. రెండేళ్ల క్రితం వివాహ సమయంలో రూ.4లక్షలు నగదుతోపాటు 8 తులాల బంగారం ఇవ్వగా తిరిగి ఏడాది నుంచి అదనంగా కట్నం తీసుకురావాలని తరచుగా వేధిస్తున్నట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ఉప్పునుంతల: మండల కేంద్రంతోపాటు కాంసానిపల్లిలో గురువారం మాల ఉద్యోగుల ఐక్యవేదిక అచ్చంపేట డివిజన్ పే బ్యాక్ టూ ది సొసైటీలో భాగంగా పేద విద్యార్థులకు 5వ తరగతి గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేశారు. గురుకులంలో సీట్లు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో మాల ఉద్యోగుల ఐక్యవేదిక నాయకులు జీవన్‌కుమార్, జనార్దన్, మనోహర్, నిరంజన్, వెంకటేష్, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సారా విక్రయిస్తే చర్యలు

అచ్చంపేట రూరల్: నాటుసారా విక్రయిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ ఎస్‌ఐలు బాలరాజు, సతీష్‌కుమార్ హెచ్చరించారు. గురువారం మండలంలోని నడింపల్లి శివారులో అక్రమంగా బైక్‌పై 17.5 లీటర్ల నాటుసారాను తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. సూర్యతండాకు చెందిన వీరాంజిని బైక్‌పై సారాను తరలిస్తుండగా పట్టుకుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఆసిఫ్, నవీన్ పాల్గొన్నారు.

కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా

అమ్రాబాద్: సభ్యుల కోరం లేక గురువారం ఉదయం జరగాల్సిన మండల సాధారణ సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. మొత్తం పది మంది ఎంపీటీసీలకు కేవలం ఇద్దరు మాత్రమే హాజరై వెళ్లిపోవడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీడీఓ రాంమోహన్ తెలిపారు. త్వరలో తదుపరి సమావేశం తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



వెల్దండ: మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. మండల కేంద్రానికి చెందిన చిట్టెమ్మకు రూ.14,500, ఎంజీతండాకు చెందిన లక్ష్మీ రూ.28వేలు, దివ్యకు రూ.18వేలు అందజేశారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శంకర్‌నాయక్, శ్రీనునాయక్, తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిరూరల్: ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. తర్నికల్‌కు చెందిన మమతకు రూ.14వేలు, మల్లేశ్‌కు రూ.40 వేలు, భాస్కర్‌కు రూ.52 వేలు, మెలిక రాజుకు రూ.60 వేలు, సీతకు రూ.60వేలు, జహంగీర్‌కు రూ.50 వేల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం సభ్యులు గణేశ్ బారమోని, శ్రీనివాస్‌రెడ్డి, హరిలాల్, రఘురాములు, హనుమంతు రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డి చెరువులో పందులను అరికట్టాలి

కొల్లాపూర్: పట్టణం సమీపంలోని నాగిరెడ్డి చెరువులో పందులను అరికట్టాలని తెలుగు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు కోరారు. గురువారం ఈ మేరకు వారు మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. పందులు ఆవాసాలు ఏర్పాటుచేయడంతో చెరువులో నీరు కలుషితమై చేపలు మృత్యువాత పడుతున్నాయని ఆరోపించారు. మత్స్యసంపదతో పాటు ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని చెరువు పరిసరాల్లో ఏర్పాటుచేసిన పందుల ఆవాసాలను తొలగించాలని కోరారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు పూరి సుధాకర్, ఉపాధ్యక్షుడు పిట్టల సుధాకర్, సభ్యులు రాజు, బాలచంద్రుడు, చంద్రయ్య, రామయ్య, వెంకటేష్ తదితరులున్నారు.

పేదలకు వరం

చారకొండ: మండలంలోని శేరిఅప్పారెడ్డిపల్లి, సిర్సనగండ్ల, చారకొండ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను గురువారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగమణి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి పేదలకు వరమని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రంగారెడ్డి, ఉప సర్పంచ్ రాణి నరేందర్ రెడ్డి, లబ్ధిదారులు ఉన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి



16వ వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్: స్థానిక మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి వెల్లడించారు. గురువారం ఆయన పట్టణంలోని 16వ వార్డులో పర్యటించారు. ఈ మేరకు వార్డులోని సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చూడాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పలు చోట్ల మురుగుకాల్వల మరమ్మతు పనులు చేపట్టాలని స్థానికులు కోరారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందించి వెంటనే పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపేందుకు తనవంతు కృషిచేస్తానన్నారు. ఆయన వెంట నాయకులు నరేందర్‌రెడ్డి, చంద్రశేఖరాచారి, వెంకటస్వామిగౌడ్, సాంబశివుడు, విక్రమ్, పరశురామ్‌గౌడ్, సాయిరాంయాదవ్, హరికృష్ణ తదితరులున్నారు.

ప్రభుత్వ భూమిని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



కొండనాగుల వద్ద ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ మోతీలాల్

బల్మూర్: మండలంలోని కొండనాగుల శివారులో ఉన్న ప్రభుత్వ భూమిని గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ మోతీలాల్ పరిశీంచారు. ఈ సందర్భంగా గ్రామ సమీపంలోని సర్వే నంబర్ 329లో 5ఎకరాల 5గుంటల భూమిని గుర్తించామన్నారు. దీంతో పాటు ఇనాం భూములను గుర్తించినట్లు తహసీల్దార్ కిష్యానాయక్ తెలిపారు. ఆయన వెంట ఆర్‌డీఓ పాండునాయక్ ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ: మండల పరిధిలోని బైరాపూర్‌లో నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణానికి సర్పంచ్ దార్లకుమార్ రూ.లక్ష విరాళం అందించారు. ఈ డబ్బులను ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ చేతుల మీదుగా ఆలయ కమిటీకి సభ్యులకు అందజేశారు. ఆలయ అవరణంలో సీసీరోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.5లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు గోరెంట్ల జగన్‌యాదవ్, యాదవ సంఘం నాయకులు మెండె మల్లేష్‌యాదవ్, గొల్సం మల్లేష్, వెంకటయ్య యాదవ్, వెంకటయ్య, లక్ష్మణ్‌దాస్ తదితరులు ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ



రికార్డులు తనిఖీ చేస్తున్న ఆర్‌డీఓ హన్మానాయక్

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో గురువారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆర్‌డీఓ హన్మానాయక్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు పలు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా రికార్డులతోపాటు ప్రతి అధికారి విధులకు హాజరు కావాలన్నారు. అంతేకాకుండ ప్రతి రెవెన్యూ అధికారి సమయపాలన పాటించాలని, లేని సమక్షంలో వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్ దామోదర్, సిబ్బంది పాల్గొన్నారు.

‘చైతన్య కళాశాలను సీజ్ చేయాలి’



సమావేశంలో మాట్లాడుతున్న తరుణ్‌కుమార్

నాగర్‌కర్నూల్‌రూరల్: ఇంటర్ విద్యార్థి సాత్విక్ మృతికి చైతన్య కళాశాల యాజమాన్యమే కారణమని కళాశాలను వెంటనే సీజ్ చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్ ఆరోపించారు. గురువారం స్థానిక లక్ష్మణాచారి భవనంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ విద్యార్థి నాయకులు స్టీఫెన్, తరుణ్, వరుస్, చిన్నా, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: చైతన్య, నారాయణ విద్యాసంస్థలను రద్దుచేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు రామకృష్ణ కోరారు. చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థి సాత్విక్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. సమావేశంలో నాయకులు కోటేష్, యామిని, భాను, గోవర్ధన్, వైష్ణవి, మహేశ్వరీ తదితరులున్నారు.

ఆలయ నిర్మాణానికి సిమెంట్ బస్తాల వితరణ

ఉప్పునుంతల: మండలంలోని జప్తీ సదగోడులో నూతన నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయానికి గురువారం అదే గ్రామానికి చెందిన దాది వీరయ్య జ్ఞాపకార్థం అతని కుమారుడు తిరుపతయ్య 100 బస్తాల సిమెంట్‌ను ఉచితంగా అందజేశారు. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ మనోహర్ దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రతి మొక్కను సంరక్షించుకోవాలి



ఎంపీడీఓను సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది

వెల్దండ: హరితహారంలో నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు, ఫీల్డ్‌అసిస్టెంట్లకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని జాగ్రత్తగా చేయాలన్నారు. వేసవి కావడంతో ప్రతి నర్సరీకి గ్రీనరీని ఏర్పాటు చేసి మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. ముఖ్యంగా పండ్ల మొక్కలు ఉండేవిధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎంపీడీఓగా శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టడంతో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు వేరువేరుగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు అలీమ్, సూపర్‌డెంట్ మోహన్‌లాల్, సీనియర్ అసిస్టెంట్ రేవంత్ రెడ్డి, నిఖిత, ఏపీఓ ఈశ్వర్, ఫైయాజ్, సురేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఉత్సవాలకు ముస్తాబు

లింగాల: మండల కేంద్రంలోని శ్రీ కోదండరామాలయం ముఖ ద్వారాన్ని ఉత్సవాలకు ముస్తాబు చేస్తున్నారు. మండలానికి చెందిన కావేటి శ్రీరాములు, జగదీష్‌లు సొంత ఖర్చులతో ముఖ ద్వారానికి రంగులు వేయించే పనులు చేపట్టారు. హైదరాబాద్‌కు చెందిన పేయింటర్స్ ఉత్సవాలకు వచ్చే భక్తులను ఆకర్షించే విధంగా ద్వారానికి రూపుదిద్దుతున్నారు. ఈ ముఖ ద్వారాన్ని అందంగా మార్పు చేసిన దాతలను భక్తులు అభినందిస్తున్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన



పరిశీలిస్తున్న ఎంపీడీఓ, ఎంపీఓ

తాడూరు: మండలంలోని మేడిపూర్, అల్లాపూర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపీడీఓ గంగామోహన్, ఎంపీఓ లక్ష్మణ్ నాయక్‌లు ఆకస్మికంగా గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు అంగన్‌వాడీ వర్కర్లకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం సద్వినియోగం అయ్యేలా చూడాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. అలాగే చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని తెలిపారు.

గిరిజన చట్టాలతో డైరీ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న ఆస్పత్రి సూపరింటెండెంట్ రఘు తదితరులు

నాగర్‌కర్నూల్‌రూరల్: కేవీపీఎస్ ఆధ్వర్యంలో దళిత గిరిజన చట్టాలతో కూడిన 2023 డైరీని నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ రఘు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకులు అంతటి కాశన్న మాట్లాడుతూ సామాజిక, ప్రజాస్వామిక హక్కులు మన దేశ రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యంగాన్ని తీసేయాలనే ఆలోచనలతో రోజురోజుకు మత ఘర్షణలు సృష్టిస్తుందని, దీన్ని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. సామాజిక, ఆర్థికంగా దోపిడీకి వ్యతిరేకంగా కేవీపీఎస్ నిర్మించే అన్ని పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, వర్ధం పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ ప్రారంభం

లింగాల: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బండి ఎల్లయ్య ప్రజలను కోరారు. గురువారం మండల పరిధిలోని అవుసలికుంటలో ఈనెల 13 వరకు 12 రోజుల పాటు నిర్వహించే కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యాధికారి బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి చంద్రయ్య, పీహెచ్‌ఎన్ లీలావతి, ఏఎన్‌ఎం కమలాదేవి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నరసింహ

కొల్లాపూర్ రూరల్: కార్మికులకు సమాన పనికి సమాన వేతం ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎల్లూరు సమీపంలో ఉన్న కేఎల్‌ఐ మొదటి లిస్టు దగ్గర ప్రాజెక్టులో పని చేస్తున్న కార్మికులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేఎల్‌ఐ స్టేజీ-1లో పనిచేస్తున్న ఎల్లూరు కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు శంకర్, సంతోష, సాయిప్రసాద్, రమేష్, శ్రీనివాస్, కురుమూర్తి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉత్సవ కమిటీ ఏర్పాటు సందిగ్ధం

లింగాల: మండల కేంద్రంలోని శ్రీ కోదండరామాలయంలో శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలకు గాను ఉత్సవ కమిటీ ఏర్పాటుకై సందిగ్ధం కొనసాగుతోంది. ఉత్సవ కమిటీ ఏర్పాటుపై గురువారం ఆలయం ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటి వరకు కొన్నేళ్ల నుంచి శ్రీరామ స్వచ్ఛంద సంస్థ ఏటా ఉత్సవాలను నిర్వహిస్తోంది. ఈ సారి కూడా ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించగా మరో వర్గం వారు వ్యతిరేకించడంతో సమస్య ఉత్పన్నమైంది. ఈ సారి స్వచ్ఛంద సంస్థ వారు తప్పుకొని తమకు అవకాశం ఇస్తే భారీ ఎత్తున నిర్వహిస్తామని అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సమస్య ఒక కొలిక్కి రాకపోవడంతో సర్పంచ్ సమక్షంలో మరోసారి సమావేశమై తుది నిర్ణయం తీసుకోవడానికి నిర్ణయించారు. కాగా నవమి ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి రాజకీయ జోక్యం బలాబలాలకు అవకాశం లేకుండా అన్ని వర్గాల వారు ఐక్యంగా ఉండి జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

వంట గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన



అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తాలో సిలిండర్లతో ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

అచ్చంపేట: కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై ధరల భారం మోపుతుందని మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్ అన్నారు. గురువారం సిలిండర్ ధర పెరుగుదలకు నిరసనగా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఖాళీ సిలిండర్లతో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, సర్పంచ్ లోక్యానాయక్, ఏ.రాజేశ్వర్‌రెడ్డి, పులిజాల రమేష్, కౌన్సిలర్లు రమేష్‌రావు, తగురం శ్రీనివాసులు, పర్వతాలు, విష్ణువర్ధన్‌రెడ్డి, ఉస్సేన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌రూరల్: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఐద్వా సంఘం రాష్ట్ర నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు పట్టణంలో వంట గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు చంద్రకళ, కృష్ణమ్మ, సహేరా భేగం, భార్గవి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మన్ననూర్: పెరుగుతున్న వంట గ్యాస్ ధరలు పేద కుటుంబాలకు పెను భారంగా మారినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటరమణ విమర్శించారు. వంట గ్యాస్ ధరలను కేంద్రం, నిత్యవసర ధరలను రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

నర్సరీల్లో మొక్కలు పెంచాలి

డీఆర్‌డీఓ నర్సింగరావు



ఆదిరాలలో నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ నర్సింగరావు

పెద్దకొత్తపల్లి: జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లోని నర్సరీలలో మొక్కలను పెంచాలని డీఆర్‌డీఓ నర్సింగరావు అన్నారు. ఆదిరాలలో గురువారం నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో పండ్ల మొక్కలు, పూలమొక్కలు, ఔషధ మొక్కలను పెంచి నాటేందుకు సిద్ధంగా ఉంచాలని ఆయన అన్నారు. వేసవిలో గ్రామాలలో తాగునీటి ఎద్దడి రాకుండా పైప్‌లైన్ల లీకేజీలను అరికట్టాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న మిషన్ భగీరథ పైప్‌లైన్‌లను పూర్తి చేయించి తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఎంపీడీఓ కృష్ణయ్యకు సూచించారు. అదే విధంగా అన్ని గ్రామాలలో ఇంటి పన్నులను ఈ నెల చివరి వరకు వసూలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో టీఎంసీ చంద్రారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ అభిరాం పాల్గొన్నారు.

అంతర పంటతో అధిక లాభాలు



ఆముదంలో అంతర పంటగా సాగు చేస్తున్న దోస తీగను పరిశీలిస్తున్న ఏఈఓ సీతారాం

మన్ననూర్: అంతర పంటలను సాగు చేయడంతో రైతులకు అధిక లాభాలు వస్తాయని ఏఈఓ సీతారాం అన్నారు. గురువారం మన్ననూర్‌లో రైతు కృష్ణయ్య సాగు చేస్తున్న ఆముదం పంటను ఆయన పరిశీలించారు. రైతు అంతర పంటగా దోసకాయ, టమాటా పంటలను సాగు చేశారన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో తీగ జాతి పంట దోసకు అధిక డిమాండ్ ఉందన్నారు. కావున రైతులు కాలానుగుణంగా సాగు చేసే పరిస్థితులను, పంటలను సాగు చేసి అధికలాభాలు పొందాలని సూచించారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం



ఉపాధ్యాయులైన విద్యార్థులతో డీఈఓ గోవిందరాజులు

తాడూరు: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. హెచ్‌ఎంగా నవ్య, కలెక్టర్‌గా ఉష, డీఈఓగా శ్రీధర్, ఎంఈఓగా హర్షవర్ధన్‌లు బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ గోవిందరాజులు ఉపాధ్యాయులైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్‌రెడ్డి, హెచ్‌ఎం ఆనంద్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటయ్య, శివలీల, ప్రవీణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

తాడూరు: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పీఆర్‌టీయూ నుంచి బరిలో ఉన్న గుర్రం చెన్నకేశవ రెడ్డి గురువారం మండలంలోని ఆయా విద్యా సంస్థలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మేరకు ఇంద్రకల్, ఐతోల్, బలాన్‌పల్లి, కుతకుల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల, సిర్సవాడ, తాడూరు పాఠశాలలో ప్రచారం నిర్వహించారు.

పెద్దకొత్తపల్లి: హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా వినయ్‌బాబును గెలిపించాలని టీపీటీఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్ అన్నారు. కల్వకోలు, ఎత్తం, కొండ్రావుపల్లి పాఠశాలల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును వినయ్‌బాబుకు వేయాలని ప్రచారం నిర్వహించారు.

కోడేరు: ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా వినయ్‌బాబును గెలిపించాలని మండల పరిధిలోని ఎత్తం పాఠశాలలో టీపీటీఎఫ్ అధ్యక్షుడు వెంకట్ గురువారం ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు.

ఉప్పునుంతల: పీఆర్‌టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని గురువారం మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లలో నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

బీజేపీ గెలుపు సంబరాలు



మన్ననూర్: మూడు రాష్ట్రాల్లో నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంపై ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. త్రిపుర, నాగాలాండ్, మేఘాలయలలో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపొందడం హర్షనీయమని సీనియర్ నాయకుడు పులిజాల శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి భారీగా బాణాసంచా కాల్చడంతో పాటు స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, చంద్రమౌళి, బాలకృష్ణ, శివ, రమేష్, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూజలు

తెలకపల్లి: మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 2వ రోజు గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఉదయం 9 గంటలకు ప్రాతఃకాల ఆరాధనలు, జపనాష్టంలు, నవగ్రహ పూజలు, వాస్తు క్షేత్ర పాలక, సాయంత్రం 5 గంటలకు మూలమంత్ర వాహనం, ఏకాదశ కళశ మహాస్పవనం, దాన్యాది వాస, ఫలాదివాసంలు, హారతి, హోమాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్యనారాయణ, శేఖర్, సాయిబాబు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఆంజనేయులు

కల్వకుర్తిరూరల్: ప్రతి కూలీకి ఉపాధి హామీ పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ఆంజనేయులు కోరారు. గురువారం మండలంలోని జీడిపల్లి, కురుమిద్దె గ్రామాలలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమాలలో ఏపీఓ చంద్రసిద్ధార్థ్, సర్పంచ్ కృష్ణయ్య, ఫీల్డ్ అసిస్టెంట్, కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

బిజినేపల్లి: బీఆర్‌ఎస్ పార్టీ నాయకుల దౌర్జన్యాలు తట్టుకోలేక జిల్లా వ్యాప్తంగా ఆ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్‌లోకి వస్తున్నారని జిల్లా యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొడిదెల రాము అన్నారు. గురువారం మండలంలోని సల్కర్‌పేటలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో సల్కర్‌పేట ఎంపీటీసీ అంజి, నాయకులు శివ ప్రసాద్, వెంకటేష్, రేణయ్య తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందు

వెల్దండ: పశుసంపదను కాపాడేందుకు ప్రభుత్వం ఉచితంగా మందులను పంపిణీ చేస్తుందని పశువైద్యాధికారి శ్యామ్‌సుందర్ పేర్కొన్నారు. గురువారం వెల్దండ, తిమ్మినోనిపల్లిలలో గొర్రెల, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల కాపరులు నట్టల నివారణ మందులను వేయించాలన్నారు. ముందస్తుగా నివారణ మందులను తాగించడంతో ఎలాంటి నష్టం ఉండదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భూపతిరెడ్డి, రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ జ్యోతి, నాయకులు నిరంజన్, యాకూబ్, వైద్యసిబ్బంది నరేష్‌రెడ్డి, నర్సింహ, ఫణిందర్‌రెడ్డి, శ్రీనివాసులు, తిరుపతయ్య, బాలు, విజయేందర్, విశాల్ తదితరులు ఉన్నారు.